01ATP14F_01ATP14F.qxd 14-04-2026 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 04

గొప్ప దార్శనీకులు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

- అంబేద్కర్ స్ఫూర్తితో నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు పాలన
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులు- కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

వివక్ష, సమాజంలో అనమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప దార్శనీకులు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలో మంగళవారం జరిగిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారీ ప్రదర్శనగా మంత్రి స్థానిక క్లాక్‌టవర్ కూడళికు చేరుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏఎస్‌డబ్లూవో బి.రామోహన్ అధ్యక్షతన అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాని న్ జ్యోతి ప్రజ్వళనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ బి.ఆర్.అంబేద ్కర్ సమీకరించు, బోధించు. పోరాడు అన్న నినాదంతో ముందుకెళ్లారన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం, హక్కుల ప్రకారమే నేడు చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కసి, పట్టుదలతో ప్రపంచ మేధావిగా పేరు ప్రఖ్యాతలు సంపాధించుకున్నారని ఆయన్ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దళితలు, మహిళలు చదువుకోవాలని అప్పుడే ఆర్థిక సమానత్వానికి చేరుకుంటారని ఆయన చెప్పారన్నారు. నాడు ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు మిగతా 4 లో...

భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పిస్తున్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

దళితుల దశాబ్దాల కల సాకారం

అంబేద్కర్ భవనానికి భూమిపూజ

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో ముందడుగు
- రూ.2.36 కోట్లతో నిర్మాణం - డిజిటల్ లైబ్రరీకి ప్రణాళికలు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

దళితుల దశాబ్దాల ఆశయంగా నిలిచిన అంబేద్కర్ భవన నిర్మాణానికి నేడు శుభారంభం లభించింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం దళితులలో విశేష ఆనందాన్ని నింపింది. తమ దశాబ్దాల కల నెరవేరుతున్నందున దళితులు ఎమ్మెల్యే సురేంద్రబాబును ఆకాశంలోకి ఎత్తి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముందుగా అంబేద్కర్ సర్కిల్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో అంబేద్కర్ జయంతి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తరువాత రాయదుర్గం బైపాస్ రోడ్డులో గాంధీ విగ్రహం సమీపంలో రూ.2.36 కోట్లతో నిర్మించనున్న అంబేద్కర్ భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కళ్యాణదుర్గం ప్రాంతంలో 35 వేల మందికి పైగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతిబింబించే భవనం లేకపోవడం బాధాకరమన్నారు. ఈ లోటును భర్తీ చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. దళితుల సామాజిక, విద్యా అభివృద్ధికి అంబేద్కర్ భవనం కీలక వేదికగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవనంతో పాటు ఆధునిక సదుపాయాలతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాలేదని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ద్వారా ఆ వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే దళితులకు ఉన్నత పదవులు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఉచిత సోలార్ సదుపాయాలు పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పీ. రమేష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో దళిత నాయకులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వినియోగదారుల నుంచి ఉత్పత్తిదారులుగా ప్రజలు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న మంత్రి సత్య కుమార్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంతో ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచిత సోలార్
- పేదలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించే మహత్తర పథకం - మంత్రి సత్యకుమార్ యాదవ్

బత్తలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలకు 2 కిలోవాట్ల ఉచిత సోలార్ రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటు పై నిర్వహించిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొని అదేవిధంగా, లబ్ధిదారులకు మంజూరు పత్రాలన మంత్రి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో పేదలపై పడుతున్న విద్యుత్ భారం తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఆలోచించి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ను ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యుత్ తీగలు, స్తంభాల వల్ల కలిగే ప్రమాదాలను తగ్గిస్తూ, ప్రతి ఇంటికి సురక్షితంగా మరియు ఉచితంగా విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ఈ పథకం అమలులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ పథకం కింద 2 కిలోవాట్ల సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం సుమారు ..1,20,000 ఖర్చు అవుతుందని, అందులో కేంద్ర ప్రభుత్వం ..60,000 సబ్సిడీ ఇస్తుందని వివరించారు. మిగతా ..60,000ను రాష్ట్ర ప్రభుత్వం (ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో) ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తిగా భరించడం వల్ల వారికి ఈ యూనిట్ పూర్తిగా ఉచితంగా అందుతుందని తెలిపారు. ఈ సోలార్ వ్యవస్థ ద్వారా నెలకు సుమారు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల కుటుంబాలు నెలకు సుమారు ..600 వరకు విద్యుత్ బిల్లు ఆదా చేసుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. అదనంగా, వినియోగానికి మించి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను డిస్కం కు అమ్ముకోవచ్చని, ఈ విధంగా కుటుంబాలకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని తెలిపారు. అలాగే, ఇంట్లో 150 యూనిట్లు మాత్రమే వినియోగించినట్లయితే మిగిలిన యూనిట్లను విక్రయించడం ద్వారా సంవత్సరానికి వేల రూపాయల ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. ఈ పథకం ద్వారా ప్రజలు కేవలం వినియోగదారులుగానే కాకుండా విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారే గొప్ప అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ పథకం ప్రయోజనం పొందడానికి ప్రజలు కేవలం నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకుంటే సరిపోతుందని, అనంతరం సంబంధిత అధికారులు, ఏజెన్సీలు ఇంటికే వచ్చి సోలార్ ప్యానెల్స్, మీటర్లు, ఎలక్ట్రికల్ కనెక్షన్లు పూర్తిగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. బీసీ వర్గాలకు కూడా ఈ పథకం కింద అధిక సబ్సిడీలు లభిస్తున్నాయని, ఇతర వర్గాల వారు 3 కిలోవాట్ల వరకు యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుండి ..78,000 వరకు సబ్సిడీ పొందవచ్చని మంత్రి తెలిపారు. అవసరమైన మిగిలిన మొత్తాన్ని డిస్కం ద్వారా రుణంగా పొందే సౌకర్యం కూడా ఉందని వివరించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటికే పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ పథకానికి నమోదు చేసుకుంటున్నారని, ముఖ్యంగా బత్తలపల్లి మండలంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే నమోదు చేసుకున్న లబ్ధిదారులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి గ్రామంలో ఈ పథకం గురించి అవగాహన పెంచి, ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ పథకం ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, ప్రమాదాల నివారణ, అలాగే అదనపు ఆదాయం పొందే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే రైతుల కోసం పీఎం కుసుమ్ పథకం ద్వారా సోలార్ పంపులు ఏర్పాటు చేసుకుని, విద్యుత్ సమస్యల నుండి బయటపడే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ముందుకెళ్దాం

అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెస్ రాజు

రాయదుర్గం ఏప్రిల్ 15 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాయదుర్గం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ... జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలకే మనం సతమతమవుతుంటాం. కానీ, బాబాసాహెబ్ తన జీవితంలో అనుభవించినన్ని కష్టాలు, అవమానాలు మరే ఇతర రాజకీయ నాయకుడి జీవితంలోనూ ఉండవన్నారు. వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన బాటలు వేశారన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, ఆయన ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావన్నారు. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, ఓటు హక్కు, సమానత్వం... వీటన్నింటికీ పునాది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. అణగారిన వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలన్నది ఆయన చిరకాల స్వప్నమన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను ఎలా అధిగమించాలో అంబేద్కర్ జీవిత పాఠాలు మనకు దిశానిర్దేశం చేస్తాయన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అక్కున చేర్చుకుని, వారికి పదవులు ఇచ్చి, అధికారంలో నిజమైన భాగస్వామ్యం కల్పించడం స్వర్గీయ ఎన్టీ రామారావు గారితోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ముందుకు సాగుతోందన్నారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం ద్వారానే ఆ మహనీయునికి మనం నిజమైన నివాళి అర్పించగలమని ఆయన పేర్కొన్నారు. కులాలు, మతాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా అంబేద్కర్ చూపిన మార్గంలో నవసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ఎస్సి నాయకులు చిన్ని కృష్ణ,మద్దనప్ప, అంజి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ డైరెక్టర్ నటకశాల హనుమంతు, జిల్లా అధికార.ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్ కడ్డీపుడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు,నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

అనంతలో అమానుషం..!

- పట్టపగలే దారుణం..
- భార్య గొంతు కోసిన భర్త
- నిందితుడు అరెస్ట్

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

కట్టుకున్న భార్యనే మట్టుపెట్టాలనుకున్నాడు ఓ శాడిస్ట్ భర్త. పట్టపగలే అందరూ చూస్తుండగానే కర్కశంగా భార్య గొంతు కోశాడు. ఈ ఘోరాన్ని ఆపేందుకు అడ్డొచ్చిన స్థానికుడిపై కూడా దాడికి తెగబడ్డాడు. ఈ ఘటనలో అతనికి కూడా గాయాలయ్యాయి. చాకుతో కాసేపు వీరంగం సృష్టించాడు. భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. రక్తస్రావంతో అచేతనంగా పడి ఉన్న బాధితురాలిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కొన్ని గంటల్లోనే నిందితున్ని పట్టుకోగలిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రాజీవ్ కాలనీకి చెందిన రాజేష్, తేజస్వినిలు 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతరం వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజేష్ లారీ డ్రైవర్,

భర్త చేతిలో తీవ్రంగా గాయపడిన తేజస్విని

తేజస్విని స్థానికంగా ఉన్న ఓ బిర్యాని సెంటర్‌లో సర్వర్‌గా పని చేస్తోంది. వీరిద్దరి మధ్య ఇటీవలే మనస్పర్థలు నెలకొన్నాయి. దీంతో రాజేష్ మంగళవారం అక్కడికి వెళ్లి గొడవపడ్డాడు. అనంతరం స్టిక్కర్స్ కట్ చేసే చాకుతో దాడి చేసి గాయపరిచాడు. అక్కడే వున్న లక్ష్మినారాయణ అడ్డు పడడంతో గాయాలయ్యాయి. స్థానికుల సాయంతో బ్లూకోల్ట్స్ పోలీసులు గాయపడిన ఇద్దరినీ జిల్లా సర్వజన ఆసుపత్రికి తీసికెళ్లి చికిత్స చేయించారు. ప్రమాదమేమీ లేదని డాక్టర్లు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి రాజేష్‌ను అరెస్టు చేశామని అనంతపురం త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు.

దుప్పి మాంసం కై..."హలాల్" చేసి, నాలుగు కాళ్లు కోసేసి...

మాంసాన్ని కోసేసిన అనంతర కళేబరం

- సంబంధిత శాఖ అధికారులు తల, వెన్నుమొకను దహనం చేసి చేతులు దులుపుకున్నారా..!!
- పోస్టుమార్టం నిర్వహించకుండానే తతంగం పూర్తి చేయడంపై అనుమానాలు
- గోరంట్ల మండల సరిహద్దులోని రెండు గ్రామాలకు చెందిన 5 మంది దుప్పి మాంసం పంచుకున్నట్లు పుకార్లు.....
- అలాంటిది ఏమీ లేదని కొట్టి పారేస్తున్న ఫారెస్ట్ అధికారులు.
- గోరంట్ల మండలంలో ఆలస్యంగా వెలుగు చూసిన దుప్పి ఘటన.
- జిల్లా స్థాయి అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూసేనా.

గోరంట్ల ఏప్రిల్ 14 ప్రభాత వార్త.

రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తుతెలియని వాహనం ఢీకొని స్వల్పంగా గాయపడి ప్రాణాలతో బయటపడి కన్నీరు పెట్టుకుంటున్న ఆ దుప్పిని గమనించిన మరికొందరు మానవత్వం చూపక కోసి కూర వండితే ఎంత బాగుంటుంది అనే ఆలోచనతో పాపం ఆ దుప్పిని పట్టుకుని గొంతు కోసి మాంసం పంచుకోవటం ఎంతవరకు సమంజసమని పలువురు జంతు ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటన గోరంట్ల మండలంలోని కదిరి గోరంట్ల ప్రధాన రహదారిలో గత ఐదు రోజుల క్రితం చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకెళితే కోరేవాండ్లపల్లి క్రాస్ సమీపంలో ఒక కోళ్లఫారం వద్ద గత ఐదు రోజుల క్రితం ఒక దుప్పి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో స్వల్పంగా గాయాలపాలు అయింది. అయితే ఈ నేపథ్యంలో ఆ దుప్పి అక్కడ నుంచి తప్పించుకొని పొలాల మీదుగా వెళుతూ కోరేవాళ్ళపల్లి క్రాస్ నుంచి కమ్మలమండ్లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఒక కుంట వద్ద గాయంతో ఆగి ఉన్న దుప్పిని దారి వెంట వెళుతూ ఆ ప్రాంతానికి చెందిన ఓ ప్రముఖ పార్టీ నేత చూసి సంబంధిత అధికారులకు సమాచారం చేరవేసినట్లు తెలుస్తోంది.సమాచారం తెలుసుకున్న ఆ సంబంధిత అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారని గాయపడ్డ దుప్పి వారిని చూసిన సందర్భంలో ఆ దుప్పి పారిపోవడంతో మరి ఏమీ చేయలేక వెనుతిరిగినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో గాయపడ్డ దుప్పి కనిపించిన ప్రాంతంలోని ఒక మామిడి తోపులో ఇదే మండలంలోని మండల సరిహద్దులో గల రెండు గ్రామాలకు చెందిన ఐదు మంది వ్యక్తులు గాయపడ్డ దుప్పిని గమనించి దాన్ని పట్టుకొని గొంతు కోసి (హలాలు చేసి) మాంసం ఎక్కువగా ఉన్న నాలుగు కాళ్లు మరియు తొడల వరకు వేరుచేసి తల మరియు వీపు భాగాన్ని అక్కడే వదిలేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఈ నేపథ్యంలో ఈ సమాచారం ఆలస్యంగా తెలుసుకున్న సంబంధిత అధికారులు ఆ మామిడి తోట వద్దకు చేరుకుని అక్కడే కట్టలు పేర్చి ఈ నెల తొమ్మిదవ తేదీన దహనం చేసినట్లు తెలుస్తోంది. ఫారెస్ట్ రేంజర్ వివరణ... దుప్పి ప్రమాదానికి లోనై చనిపోయిన సంఘటనపై మా సిబ్బంది పోస్టుమార్టం చేపించి అనంతరం దహన సంస్కారాలు చేసినట్లుగా నాకు రిపోర్టు ఇచ్చారని బుకపట్నం రేంజర్ యామిని సరస్వతి తెలిపారు. అయితే వాస్తవ విషయాలు మీ సిబ్బంది రిపోర్టు ఇచ్చిన నివేదికలకు విరుద్ధంగా ఉన్నాయని ప్రశ్నించగా వెంటనే ఈ సంఘటనపై విచారణ జరుపుతామని పేర్కొన్నారు. అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ వివరణ ... గాయపడ్డ దుప్పి కోసం వెతికిన మాట వాస్తవమేనని అది మాకు దొరకలేదని అనంతరం ఒకటి రెండు రోజుల తర్వాత తీవ్రంగా గాయపడి ఒక తోటలో పడి ఉందన్న సమాచారం తెలుసుకొని అక్కడికి చేరుకొని పోస్టుమార్టం కోసం డాక్టర్ కు వీడియో కాల్ ద్వారా చూపిస్తే పూర్తిగా శరీర భాగం లేదు కాబట్టి పోస్ట్ మాత్రం చేయలేనని డాక్టర్ చెప్పడంతో ఆ తోటలోనే దహన సంస్కారాలు చేసినట్టు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్ర నాయక్ తెలిపారు.. పశు వైద్య డాక్టర్ వివరణ... దుప్పి గాయపడినట్లు అటవీ శాఖ అధికారులు సమాచారం ఇచ్చిన మాట నిజమేనని అయితే వాళ్లు నాకు వీడియో కాల్ చేసి చూపించలేదని కేవలం ఫోటోలు మాత్రమే పెట్టారని సంఘటన స్థలానికి నేను వెళ్లలేదని పంపిన ఫోటోలు చూసి పోస్టుమార్టం చేయడానికి తల, వీపు మాత్రమే ఉన్నాయని అలాంటి సందర్భంలో చేయలేము అని చెప్పినట్లు డాక్టర్ చంద్ర తెలిపారు. గాయపడ్డ దుప్పిని చూసిన ప్రత్యక్ష సాక్షి వివరణ... తన స్వగ్రామానికి వెళుతున్న సమయంలో మార్గ మధ్యంలోని ఓ కుంట స్వల్పంగా గాయపడ్డ దుప్పిని చూసి సంబంధిత ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లు మండలానికి చెందిన ప్రముఖ ఓ రాజకీయ నేత ప్రత్యక్ష సాక్షి తెలిపారు.ఏది ఏమైనా గాయపడ్డ దుప్పి ని చూసిన అధికారులు ఎలాగోలాగా పట్టుకుని చికిత్సలు చేసి ఉంటే ఆ దుప్పి ప్రాణం పోయేది కాదు వేటగాళ్ల భారి న పడి వారి ఇళ్లలో కూర అయ్యేది కాదని పలువురు జంతు ప్రియులు చర్చించుకుంటున్నారు.ఈ సంఘటనపై జిల్లాస్థాయి అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపితే వాస్త విషయాలు వెలుగు చూస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆపరేషన్ సింధూర్‌లో రక్తం చిందించిన...జవాన్‌కు సెల్యూట్

- గోరంట్ల మండలం కల్లితాండాలో ఘనంగా వీరజవాన్ మురళినాయక్ వర్ధంతి వేడుకలు
- పాల్గొని నివాళులు అర్పించిన....జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

వీరజవాన్ తల్లిదండ్రులతో కలిసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కలెక్టర్

గోరంట్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ మురళినాయక్ త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కొనియాడారు. గోరంట్ల మండలం కల్లితాండాలో మంగళవారం నిర్వహించిన మురళినాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మురళినాయక్ వంటి వీరులు జిల్లాకే గర్వకారణమని ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆయన స్ఫూర్తిని యువత కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల తహశీల్దార్ మధునాయక్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మురళినాయక్ కుటుంబ సభ్యులు పాల్గొని అశ్రునివాలర్పించారు.

అంబేద్కర్ సాక్షిగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అసభ్యంగా దూషించారు

- కన్నీటి పర్యంతమైన ఆర్టిసి మాజీ రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుల
- ఎంఎస్.రాజు క్షమాపణ చెప్పాలంటూ వైసిపి శ్రేణుల ధర్నా

అనంతపురం సిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు తనను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అసభ్యంగా దూషించారంటూ మాజీ ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ కన్నీటి పర్యంతమయ్యారు. నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించేందుకు వెళ్లారు. విగ్రహం వద్ద ఇతరులు ఉండటంతో వారు కిందికి వచ్చిన తర్వాత వెళ్లాలంటూ పోలీసులు వారిని నిలిపివేశారు. అయితే ఇదే సందర్భంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పార్టీ నేతలతో కలిసి మరోవైపు గుండా విగ్రహం వద్దకు చేరుకోగా ఇంకో వైపు నుంచి మాజీ ఆర్టిసి రీజనల్ చైర్మన్ వైసిపినేతలతో కలిసి విగ్రహం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంలో తమను చూసిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అసభ్య పదజాలంతో దూషించారంటూ టిడిపి నేతలతో ఆమె వాగ్వివాదం చేశారు. ఇదే సందర్భంలో పోలీసులు మాల్యవంతం మంజుళను సర్దిచెప్పి కిందికి తీసుకురాగా, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు చేసిన వ్యాఖ్యలకు మదనపడి ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో అక్కడే ఉన్న వైసిపి శ్రేణులు ఆమెను ఓదార్చుతూ ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. ఒక దళిత సాటి మహిళను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు దూషించడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత మహిళ అన్న స్పృహ కూడా లేకుండా అసభ్యంగా దూషించాడని, అలాంటి మాటలు చెప్పేందుకు తనకు నోరు రావడం లేదని విలేకర్ల వద్ద విలపించారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని వారిని సర్ది చెప్పి అక్కడి నుంచి పంపి వేశారు. ఏది ఏమైనా అంబేద్కర్ జయంతి రోజునే దళిత మహిళకు సాటి దళిత ఎమ్మెల్యే నుండే అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అవమానం జరిగిన తీరుపట్ల వైసిపి శ్రేణులు మండి పడ్డారు.

కన్నీటి పర్యంతమై ఇస్తున్న మాజీ ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ

ఆర్థిక సంవత్సర విధి విధానాల పై సమావేశం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి

మండలంలోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు 2026 2027ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చేయవలసిన పనులు మరియు ప్రాముఖ్యత విధి విధానాలు గురించి పంచాయతీ కార్యదర్శి అనిత ఆధ్వర్యంలోొదటి సాధారణ గ్రామసభ సమావేశం ఏర్పాటు చేయడమైనది ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చి త్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలోగ్రామాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి అభివృద్ధి కికృషి చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ మల్లెల వనిత పంచాయతీ కార్యదర్శి అనిత వెటర్నరీ అసిస్టెంట్ ప్రియాంక, ఎయన్‌యం మల్లేశ్వరి మహిళా పోలీస్ శ్రీదేవి వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిషన్ సర్వే అసిస్టెంట్ మనోజ్ డీలర్ నల్లమల్ల గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కు ఘన నివాళులు

గుమ్మఘట్ట ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కన్వీనర్ టిడిపి నాయకులు

మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ మండల కేంద్రము లోని స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళాలూ అర్పించారు అనంతరం టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మాజీ కన్వీనర్ గిరిమలప్ప , నాగరాజు, తిమ్మప్ప, పైదొడ్డి రాజు, సదాశివ ,రామాంజనేయులు గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

దుర్గంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టాలి...

సామాజిక కార్యకర్త బి.ఎం. నాదల్

రాయదుర్గం టౌన్ (ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):

రాయదుర్గం పట్టణం గాంధీ సర్కిల్ వద్ద ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, ఆధ్వర్యంలో 135 వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మహిళా హక్కుల పోరాట యోధుడు, సామాజిక, రాజకీయ, ప్రపంచ మేధావి, డా" భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని కొనియాడారు. , ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ హరి గోపాల్," తెలుగుదేశం నాయకులు శ్రీ గ్యాస్ కృష్ణ సామాజిక కార్యకర్త, స్టీల్ ప్లాంట్ ఉద్యమకర్త ,బి. ఎం నాదల్ మాట్లాడుతూ, బాబా సాహెబ్ అంబేద్కర్ షెడ్యూల్ నిమ్మ జాతి వర్గాలకు చెందిన వ్యక్తిగా నేటి సమాజం చూస్తుందని ఇందుకు కారణం మతం, కులాలు అడ్డుపెట్టుకొని దుర్మార్గపు రాజకీయ నాయకుల దుచ్చర్యలే నని అన్నారు, అంబేద్కర్ 1891 మహారాష్ట్రలో" జన్మించి, వివక్షతతో బాల్య విద్య అభ్యాసం పూర్తి చేయగా" బరోడా మహారాజు కాలర్ షిఫ్ తో" కొలంబియా, లండన్ విశ్వ విద్యా అభ్యసించి, 1927మహద్ చెరువు నీరు పోరాటం, మహిళా హక్కుల కొరకు, 1932 లో" నియోజక వర్గాలలో రిజర్వేషన్స్, చేసిన పోరాటాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని అన్నారు. పట్టణంలోని త్వరగా అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దళితులకు ఉచిత సామూహిక వివాహాలు జరిపించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో" దళిత సంఘ నాయకులు శీ న , రాజు, నందీష్. వన్నూరప్ప, కండక్టర్ తిప్పేస్వామి, రాము గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలా అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు

కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వినోద్ కుమార్

శెట్టూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ జిలాని భాషా

మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి . ఆర్ . అంబేద్కర్ విగ్రహం వద్ద 136వ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలా ఘనంగా నిర్వహించబడ్డా యి. గ్రామమంతా నీలి జెండాలు, అంబేద్కర్ చిత్రాలతో అలంకరించబడగా, ఉదయం నుంచే ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. యువత, మహిళలు, పెద్దలు కలిసి ర్యాలీలుగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభాప్రాంతం అంతా సందడిగా మారింది. చిన్నారులు మహిళలు అంబేద్కర్ పాటలకు కోలాటంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎక్సజ్ డిప్యూటీ కమిషనర్ వినోద్ కుమార్,కర్ణాటక జిల్లా అటవీశాఖ అధికారి రాఘవేంద్రరావు ,వైసీపీ యస్సి సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరి రాజుగోపాల్ లు ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం సమాజానికి మార్గదర్శకమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సభలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,పాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రజలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగలా ఈ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. చివరగా, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పేర్కొన్నారు. అలాగే రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, కార్యాలయాల్లోఅంబేద్కర్ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితనాయకులు. యంయస్. హనుమంతారాయుడు, టైగర్ వన్నూరుస్వామి,లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శిలు డాక్టర్ సురేంద్ర, వీరయ్యలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్లో టిడిపి సీనియర్ నాయకులు మోదా శివకుమార్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం నిర్వహించారు. సీనియర్ దళిత నాయకులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అనిల్ కుమార్, డి ఈ రమేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, సీనియర్ నాయకులు, నెట్టప్ప, ఆర్ఎంఎస్ షఫీ, అంజనప్ప, ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ నాగేంద్రమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ప్రగతి పండుగను ఘనంగ నిర్వహిద్దాం

డి.హిరెహాళ్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వం కాలవ శ్రీనివాసులు సూచనల మేరకు రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో ప్రగతి పండుగను ఘనంగా నిర్వహిద్దామని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో బుధవారం ప్రగతి పండుగ కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనఉందని కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ తో పాటు ఎమ్మెల్యే కాలవ హాజరావుతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా 10 రోజుల పాటు ప్రగతి పండుగలు ఘనంగా నిర్వహించబడుతున్న సందర్భంగ తెలుగుదేశం కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. గొడిశెలపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, బి.ఎల్.ఏలు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయవలసిందిగ ఆయన కోరారు.

గ్రామ స్వరాజ్య సాధనకు మళ్లీ జగన్ రావాలి...

వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి.

రాయదుర్గం టౌన్ ఏప్రిల్ 14 (ప్రభాతవార్త);

గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయాలంటే దృఢమైన నాయకత్వం అవసరమని, ఆ దిశగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వమే సరైనదని మాజీ ఏపీఐఐసీసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అభిప్రాయపడ్డారు రాయదుర్గం నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, నియోజకవర్గం లో ఉన్న పదవి విరమణ చేసిన వైఎస్సార్సీపీ సర్పంచ్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాయదుర్గం నియోజకవర్గం మెట్టు క్యాంపు కార్యాలయం నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మెట్టు గోవిందరెడ్డి సర్పంచ్‌లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించారని, ప్రజలకు నిస్వార్థంగా సేవలందించి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గాంధీ గ్రామ స్వరాజ్య లక్ష్యంతో పాలన కొనసాగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇబ్బందులు పెరిగాయని విమర్శించారు. గ్రామ స్వరాజ్యాన్ని తిరిగి సాధించాలంటే వైస్సార్సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండలాల కన్వీనర్లు, రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం లోని ఎన్నుకోబడిన అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... అంబేద్కర్ జయంతి వేడుకలు

-పాల్గొన్న ఎస్సి, ఎస్టి మానిటింగ్ కమిటీ జిల్లా మెంబర్ ఉమాశంకర్, సంఘం జిల్లా అధ్యక్షులు చలపతి

గోరంట్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణ కేంద్రంలో ఎరుకల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ అమర్ రహే అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం, జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ముఖ్యంగా యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు, అంతేకాకుండా భారతదేశంలో నివసించే ప్రతి ఒక్క పౌరునికి అంబేద్కర్ ఓటు అనే ఆయుధం అందించి దాని విలువ ఏంటో మనకు తెలియజెప్పడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధా సంపత్తితో వయోజనులందరికీ ఓటు హక్కును కల్పించడం ఒక గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, జిల్లా అధ్యక్షులు చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్, టౌన్ ప్రెసిడెంట్ సాకే నరసింహులు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కుల్లాయప్ప, వర్ణప్ప, రమణప్ప, టీచర్ నాగరాజు, శ్రీనివాసులు, వైజి గంగాధర్, ఎస్.గంగాధర్, మూర్తి, అశ్వర్థప్ప, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి: ఎమ్మెల్యే కాలవ

స్వామివారి పూజల్లో ఎమ్మెల్యేలు

రాయదుర్గం ఏప్రిల్ 15 ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో రాయదుర్గం పట్టణంలోని శృంగేరి మఠం వేద పండితులచే పది రోజుల పాటు ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని జంబుకేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు వల్లనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని, ప్రజలందరికీ మేలు జరుగుతుందని అందరూ విశ్వసిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఖిదశమహావిద్యలఖి పేరుతో, పట్టణంలోని అత్యంత ప్రాచీనమైన స్వయంభూ జంబులింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ఈ హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన పరిపాలన ఈ రాష్ట్రానికి చాలా అవసరమని.. ఆయన ఆయుష్షు, ఆరోగ్యం, కుటుంబ క్షేమం కోసం, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం, ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గ ప్రజల క్షేమాన్ని కాంక్షించి ఈ హోమాలు చేస్తున్నట్లు వివరించారు. గతంలో ఇదే జంబులింగేశ్వర స్వామి ఆలయంలో వరుణ యాగం చేయగా వర్షాలు కురిశాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పది మంది దేవతలను ఆవాహన చేస్తూ, ప్రతిరోజూ ఒక్కో దేవికి సంబంధించిన హోమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. గత మూడు రోజులుగా హోమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, ఈరోజు భువనేశ్వరి దేవి హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పది రూపాల్లో అమ్మవారిని ఆవాహన చేసి, హోమం నిర్వహించి పూర్ణాహుతి చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి పూజ ద్వారా చంద్రబాబు నాయుడుకి మంచి జరగాలని ఆశిస్తూ, రాయదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబం తరపున ఈ కార్యక్రమాన్ని అత్యంత పవిత్రంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, నాయకులు పోరాళ్ల పురుషోత్తం, బీగాల వేణు, వై.వెంకటేశులు, కెడిమి తిప్పేస్వామి, బండి భారతి, ప్రశాంతి,సంపత్ కుమారి,ఎల్లప్ప, కావలి రవి, ఆటో వెంకటేశులు,బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మురళి మరణాన్ని...దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరు

-వీరజవాన్ మురళినాయక్ మొదటి వర్ధంతినాడు...

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

-హాజరై ప్రారంభించిన...జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సొసైటీ చైర్మన్ జిఎం సురేష్

గోరంట్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రెడ్ క్రాస్ సొసైటీ వారికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

ఆపరేషన్ సింధూర్ భారత్ - పాక్ యుద్ధంలో అమరుడైన రక్తం చిందించి వీర మరణం పొందిన జవాన్ అగ్నివీర్ మురళినాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా చైర్మన్ గోరంట్ల మోహన్‌రావ్ సురేష్ ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని కల్లి తాండాలోని మురళినాయక్ స్వగృహం వద్ద ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మురళినాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భక్తవత్సలం, సెక్రటరీ విశ్వనాథ్, బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బొట్టు శీన, కాటేపల్లి నరేష్, షబ్బీర్, నిమ్మల విద్యాధరిణి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొంగటిపల్లిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

లేపాక్షి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని గొంగటివల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ కె.సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపు 43 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు మధుమేహం, రక్తపోటు (బీపీ), కీళ్లవాతం, మోకాళ్ల నొప్పులతో పాటు చర్మవ్యాధులు, ఆస్తమా, అలర్జీ, స్త్రీ సంబంధిత సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించారు. అలాగే అజీర్ణం, గ్యాస్ సమస్యలు, సయాటికా, మొలలు, దగ్గు, జలుబు వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆయుర్వేద జీవనశైలి ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ఎలా నియంత్రించుకోవచ్చో వైద్యులు ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ ఇరగంరెడ్డి, యోగా శిక్షకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణవేణి, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

లేపాక్షి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు లేపాక్షి మండల కేంద్రంలో మంగళ వారం ఘనంగా జరిగాయి. ఎంఆర్‌పి ఎస్, ఎస్సి కాలనీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా సందడిని నెలకొల్పాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "బాబాసాహెబ్ అమర్ రహే" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎస్ఐ నరేంద్ర. మాజీ సర్పంచు ఆదినారాయణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు పులమతి నారాయణ, అంగడి అంజి, వి.నరసింహులు, సాక్షర భారత్ సూపర్‌వైజర్లు వరప్రసాద్, ప్రభాకర్, ఎం.నరసింహమూర్తి, ఎం.శివ, ఎస్.రాజశేఖర్, నాయనపల్లి నరసప్ప, మద్దిపి అశ్వర్థ, స్థానిక యువత, గ్రామస్థులు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి , సిపిఐ, లేపాక్షి వీరభద్ర అన్న ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ఉరవకొండలో నేడే అన్న క్యాంటిన్ ప్రారంభోత్సవం

-పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

-రూ.5కే ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాన్నం భోజనం

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అన్న క్యాంటిన్‌ను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉదయం 10.30 గంటలకు అన్న క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం మంత్రి తుది మెరుగులు దిద్దుకున్న అన్న క్యాంటిన్‌ను పరిశీలించారు. పట్టణ ప్రధాన రహదారిలో ఆర్అండ్‌బీ అతిథిగృహం పక్కన అన్ని హంగులతో అన్న క్యాంటీన్ ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ప్రజల ఆకలి తీర్చడానికి వారికి అందుబాటు ధరతో ఆహారం అందించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయగా కొత్తగా గ్రామీణ ప్రాంతాల్లో 70 అన్న క్యాంటీన్లను నిర్మించింది. అన్న క్యాంటీన్‌లో ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాన్నం భోజనంను కేవలం 5 రూపాయలకే అందించనున్నారు. అన్న క్యాంటీన్ ప్రారంభం కానుండటంతో పేద ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతి

-విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి, పట్టణంలో బైక్ ర్యాలీ

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రత్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఉరవకొండ పట్టణంలో మంగవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. పార్టీ కార్యాలయం నుండి బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటంతో ప్రధాన రోడ్డు గుండా భారీ బైక్ ర్యాలీను నిర్వహించారు. అనంతరం స్థానిక క్లాక్‌టవర్ కూడళిలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 240 కోట్ల రూపాయల వ్యయంతో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికిగాను విజయవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహంతో స్మృతివనం ఏర్పాటు చేయగా అల్లరిమూకలు దాన్ని ధ్వంసం చేయడానికి వెళితే ఇప్పుడున్న టీడీపీ ప్రభుత్వం కనీసం ఖండించిన పాపాన పోలేదన్నారు. ఈ ప్రభుత్వానికి అంబేద్కర్ జయంతి నిర్వహించే అర్హత ఎక్కడుందన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని భవిష్యత్తులో ఈ ప్రభుత్వం పునాదులు కదులు తాయన్నారు. అంబేద్కర్ ఒక్క ఎస్సీ, ఎస్టీ, అణగారినవర్గాల నాయకుడు కాదని ఆయన జాతికే నాయకుడన్నారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ కలలుగన్న అసమానతలు, వివక్షలేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా ముందుకెళదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు, నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, ఎస్.తిప్పయ్య, ఎం.అశోక్‌కుమార్, మూలగిరిపల్లి ఓబన్న, కౌడికి గోవిందు, బి.ఆసిఫ్, సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, వేమన్న, గందోడి మారేష్, మేకల సిద్దప్ప, పచ్చిరవి, అంగడాల అంజి, చిన్న భీమా, చిదానంద, డిష్ సురేష్, దాదాపీర్, వద్దే ఆంజినేయులు, కమ్మటి రామాంజినేయులు, జోగి భీమా, కె.శేఖర్, గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగ అంబేద్కర్ జయంతి వేడుకలు

డి.హిరెహాళ్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎస్.ఐ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు, యువకులు, సామాన్యులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సుజీ మహేష్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిద్దప్ప తదితర యువకులతో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. మురడి గ్రామంలో ని ఎస్సీ, బీసీ కాలనీల మధ్య వెలిసిన అంబేద్కర్ విగ్రహానికి ఎంపీటీసీ గంగాధర ఆధ్వర్యంలో యువకులు బసవరాజ్, పరిశప్ప, తాజా మాజీ సర్పంచ్ గంగప్ప తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని లింగం మన హళ్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్సై నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిధిలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

అగళి నూతన ఎస్ఐగా రంగడు యాదవ్

అగళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అగళి పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న శోభరాణి మెడికల్ లీవ్‌పై వెళ్లడంతో సదరు ఖాళీ స్థానంలో రంగడు యాదవ్‌ను అగళి పోలీస్‌స్టేషన్‌కు కొత్త ఎస్సైగా నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. హిందూపురంలో పని చేస్తున్న ఏఎస్ఐ కుమార్‌నాయక్‌ను అగళి ఏఎస్ఐగా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగళి మండలంలో అసాంఘీక కార్యకలాపాలు లేకుండా గట్టి చర్యలు తీసుకుంటామని, ఇసుక అక్రమ రవాణా, పేకాట జూదం, అక్రమ మద్యం ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామని వీరు తెలిపారు.

ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన మహనీయులుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు

- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

- పామిడిలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతోత్సవాలు

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్.

గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడిఓ తేజోష్ణ

అంబేద్కర్ జయంతోత్సవ వేడుకల్లో జనసేనసార్టీ నాయకులు

అన్నదానం చేస్తున్న దృశ్యం.

పామిడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ప్రపంచంలో స్ఫూర్తిదాయకం అయిన మహనీయుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవాలను పురష్కరించుకుని మంగళవారం ఆయన చిత్రపటాన్ని ఊరేగిస్తూ పెద్దఎత్తున ర్యాలీని చేపట్టి విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గుమ్మనూ రు ఈశ్వర్ మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలను రూపుమాపిన వ్యక్తి అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు అన్నారు. అంబేద కర్ సృష్టించిన రాజ్యాంగంతో దేశవ్యవస్థ నడుస్తోందని దేశం గర్విం చదగ్గ నాయకుల్లో అంబేద్కర్ ఒకరని తెలిపారు. అణగారిణ కులంలో జన్మిం చిన అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యశించి దేశానికి రాజ్యాంగాన్ని అందిం చారని ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు.

ప్రజాభ్యున్నతికి పాటుపడాలి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనందనం ప్రజాభ్యున్నతికి పాటుపడాల్సి న అవసరం ఎంతైనావుందని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ అవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు మాట్లాడుతూ అణగారిన కులంలో జన్మించిన ఆయన ఉన్నత విద్యను అభ్యశించి రాజ్యాం గాన్ని రచించి దేశానికే ఆదర్శం అంటూ కోట్లాది మంది ఆశలకు హక్కులకు గౌరవానికి అంబేద్కర్ ప్రతీకగా నిలిచాడని వెల్లడించారు.

సామాజిక న్యాయం సాధించాలి : అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం సాధించటమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని టిడిపి యువ నాయకులు రవి కోరారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అంటూ జాతీయరహదారి ప్రక్కనున్న ఎస్సీ కాలనీ నుండి పెద్దఎత్తున ద్విచక్రవాహనాల ర్యాలీని నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సర్కిల్‌లో బాణాసంచాను పేలుస్తూ ఆయన విగ్రహానికి పూలమాలలో నివాళులు అర్పించారు. ధనికులు పేదవారు అందరూ సమానమేనని కుల మత వర్గ బేదాలు లేకుం డా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందు పరచిన అంబేద్కర్ మహనీయుడు అన్నారు. అంబేద్కర్ జీవితం అద్భుతం అని ఆయనతో కలిసి జీవించిన వారు అదృష్టవంతులని ప్రస్తుతం ఆయన భౌతికంగా మనతో లేకపోవచ్చు కానీ ఆశయాలు సజీవంగా ఉన్నాయని యువ నాయకులు రవి వివరించారు.

అందరికీ సమానంగా ఓటుహక్కును కల్పించిన అంబేద్కర్ : దేశానికి రాజ్యాంగ నిర్మాతనే కాకుండా ఆర్థిక వ్యవస్థను సృష్టించి అట్టడుగు వర్గాలకు రాజకీయ అధికారాన్ని కల్పించే ఓటుహక్కును కల్పించారని జనసేనసార్టీ నాయకులు నక్కల రామాంజనేయులు, కోయిలదిన్నె సూర్యనారాయణ తెలియజేశారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించిన జనసేనపార్టీ నాయకులు నక్కల రామాంజనేయులు, కోయిలదిన్నె సూర్యనారాయణ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలను అందించిన అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లక్ష్యసాధన కోసం పార్టీని నిర్మాణంలో కీలకంగా వ్యవహరిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వివరించారు.

అన్నదానం గొప్పది : అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని టిడిపి ఎస్సీసెల్ నాయకులు మండ్ల రాజు తెలిపారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మండ్ల రాజు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేష్‌కుమార్, ప్రారంభించారు. అన్నదానం మహాపుణ్యకార్యం అన్నారు. తోటి వారికి తోడ్పాటను అందించినప్పుడే మానవ జన్మ దన్యం అవుతుందన్నారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక సహకారం వ్యవసాయ పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌పీర, బిజెపి ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి ఎం.సి.సుంకన్న, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చదువు... సమీకరించు... పోరాడు !

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

చదువు... సమీకరించు... పోరాడు! అనే నినాదాలు ప్రపంచానికి పరిచ యం చేసిన వ్యక్తి అంబేద్కర్ అని జిల్లా కార్యదర్శి అర్జున్ రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు, సీనియర్ నాయకులు నాగేంద్ర, మండల నాయకులు మహ మ్మద్ గౌస్, సాయిరాం, అనిల్ కుమార్, నారాయణస్వామి, రామ్మూర్తి పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వ్యక్తిత్వం, ఆలోచనావిధానం ఒక కాలానికో, ఒక వర్గానికో పరిమితమైనవి కావు. నిజమైన అంబేద్కరిజం అంటే అన్యాయాన్ని ప్రశ్నించే చైతన్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ఆపన్నహస్తం శక్తి

విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసు

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో శక్తి టీం ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన నిర్వహించారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బళ్లారి రోడ్, ఆరాధ్య నర్సిం గ గర్ల్స్ కాలేజీ వద్ద విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలపై వివరంగా తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరుగు తున్న నేరాలపై జాగ్రత్తలు, వాటి నివార ణకు తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ అవగాహన కల్పించారు. అలాగే కుటుంబ సమస్యల పరిష్కారానికి ఫ్యామిలీ కౌన్సిలింగ్ ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే డయల్ 100, 112, 1098, 181 వంటి హెల్ప్‌లైన్ నంబర్లపై కూడా సమాచారం అందించారు. ఫేక్ ఫోన్ కాల్స్, బ్యాంకు పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్, ఓటీపీ వివరాలు పంచుకోవడంలో ఉండే ప్రమాదాలపై విద్యార్థినులకు సూచనలు ఇచ్చారు. అదనంగా సైబర్ నేరాలు, ఏటీఎం మోసాలు, ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ, వాటి నుండి ఎలా రక్షించుకోవాలో వివరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా స్పష్టమైన అవగాహన కల్పించారు.

అనగారి వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్

అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళలర్పిస్తున్న శైలజనాథ్

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అనగారి వర్గాల ఆశా జ్యోతి, రాజ్యాంగ నిర్మాత, నాగరిక సమాజం నిర్మించిన మహానేత, మనిషి కోసం తపన పడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వైసీపీ శింగనమల నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ సాకేశైలజనాథ్ అన్నారు. మంగళ వారం ఆయన 135వ జయంతి సందర్భం గా బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ వారిలో ఒకరు అంబేద్కం ",స్వచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం, సౌభ్రాతత్వం సమాజంలో ఉండాలి మనిషి మనిషిగా జీవించాలని తపన పడిన వ్యక్తి, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, దేశంలో 95 శాతం హక్కులను ఇచ్చినవారు, దేశంలో తలెత్తుకొని తిరిగే అవకాశం కల్పించారు. ఆయన కళలు కన్న వర్గరహిత, కులరహిత మానవ సమాజం నిర్మించడమే ఆయన కోరిక, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆశయాలకోసం పనిచేశారని గుర్తుచేశారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంతో దళితులు మైనార్టీలు అభివృద్ధి చెందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, పూలనారాయణ స్వామి, బండ్లపల్లి ప్రతా ఫ్‌రెడ్డి, జడ్పిటీసీ భాస్కర్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, మాజీ సర్పంచు పార్వతి, చికెన్ నారాయ ణస్వామి గాంధీనగర్ ఆది, నాగరత్నమ్మ, ఉట్టి కాటమయ్య, రోట రీపురం గంగరాజు, నాగరాజు, సత్తి, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

..అగ్ని ప్రమాదాలను అరికడదాం...!

జిల్లా అడిషనల్ జడ్జ్ హరిత పిలుపు

ప్రమాదాల నివారణకు గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నగరంలో విద్యార్థినులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త వేసవిలో అగ్ని ప్రమాదాలను అరికట్టి, ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా కాపాడుదామని జిల్లా అదనపు న్యాయమూర్తి హరిత విద్యార్థినులకు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని జిల్లా అగ్నిమాపక కేంద్రంలో జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి ఏటా 14 నుండి 20 దాకా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. గత ఏడాది విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులు అర్పించారు. వారోత్సవాలకు హాజరైన నగరంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థినులను ఉద్యేశించి మాట్లాడారు. వేసవి దృష్ట్యా ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సామాజిక బాధ్యతతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చి ఆపద నుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణకు ఉపయోగపడే పరికరాలను పరిశీలించారు. అగ్నిప్రమాద నివారణకు సంబంధించిన గోడపత్రాలు, కరపత్రాలను ఆవిష్కరించారు. అలాగే నగరంలోని పలు ప్రధాన కూడళ్ళ మీదుగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలను అరికడదామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు అగ్నిమాపక అధికారి లింగమయ్య, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి శుభ సందర్భంగా పురస్కరించుకొని, స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అలాగే జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సాంస్కృతి కార్యక్రమాలుతో పాటు. అంబేద్కర్ మీద, కొంతమంది ఉద్యోగస్తులు పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు, డిపార్ట్మెంట్ స్వామి నాయక్, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీస్, లావణ్య, గ్రంధాలయ అధికారి ఖమ్మం, జిల్లా సంఘం వైస్ ప్రెసిడెంట్‌కి సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమం అన్ని కూడా స్టేట్ సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ మోహన్, అసోసియేట్ ప్రెసిడెంట్ పాల్, పుష్పలత, జిల్లా ట్రెజరర్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ సుజాత, వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి, పరమేష్, విజయ్ కుమార్, సలహా సం ఘం సభ్యులు మునుస్వామి, అడ్వకేట్ రంగ నాయకులు, నాగన్న, ముంటిమడుగు యో హాను, శ్రీదేవి, గోపి, సులోచనమ్మ, హెడ్మాస్టర్ దేవకుమార్, జిల్లా అధికారులు స్వామి నాయక్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్, లావణ్య, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ ఆఫీస్ డిపార్ట్మెం ట్ జిల్లా గ్రంధాల అధికారి కమ్మాన్న, సలాసంగ సభ్యుల అబీబుల్లా పాల్గొన్నారు.

రాప్తాడులో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాప్తాడు మండల కేంద్రంలో భీమరావు యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భీమరావు యువజన సంఘం అధ్యక్షులు కటిక జయరాం మాట్లాడుతూ..

బాబాసాహెబ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపు చ్చుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఏపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లా యిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ బాబు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యక్షులు నాగప్ప, ఓబులేసు, ముత్యాలు, కృష్ణయ్య, రమేష్, నాగేంద్ర. ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీనారాయణ, శాంతి ముని, కేశవయ్య, ఆంజనేయులు, మనోహర్, నాగరాజు, డేవిడ్, స్వరూప్, ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి



అల్పాహారం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా విరాజిల్లుతున్నదంటే అందుకు కారణం అంబేద్కర్ రాజ్యాంగ రచనే అని అన్నారు.

దేశంలో మహిళల, కార్మికుల, బలహీన వర్గాల మేలు కోసం పోరాడి హక్కులు సాధించిపెట్టిన మహను భావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఎమ్మార్పిఎస్ యువసేన అధ్యక్షుడు బానాసి శీనా ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో లీనినీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్‌నాథ్, రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు హనుమం తరా వు, జిల్లా అధ్యక్షులు మన్నె పాకుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, నగర అధ్యక్షు లు మీసాల నాగభూ షణ, నగర ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కిష్టప్ప, శ్రీనివాసులు, వీర ఓబులు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో అమలు కావాలి !

- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తదితరులు

రాప్తాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం లభించిందని, స్వాతంత్రం అనంతరం ప్రజలు స్వేచ్ఛగా, సమాన హక్కులతో జీవించేందుకు రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహానుభావుడు బిఆర్ అంబేద్కర్ అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశానికి మూలస్తంభం అయిన రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి ఓటు హక్కు, సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులను కల్పించిన మహనీ యుడు అంబేద్కర్ అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నా య కులు నియోజ కవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎం పీపీ బోయ రామాంజనే యు లు, కన్వీనర్ సాకే వెంక టేష్, యూత్ కన్వీనర్ విశ్వనాథరెడ్డి, మాజీ కన్వీనర్ జూటూరు శేఖర్, సాకే చంద్ర, చింతకాయల జయన్న, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా గ్రంధాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంధాలయంలోఅంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ వడ్డే వెంకట్, శ్రీ కార్యదర్శి కమ్మన్నగారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ మాట్లాడుతూ.. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కులనిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, భారతరాజ్యాంగ రూపకర్త అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజు అసిస్టెంట్ గ్రంథాలయ అధికారి డి.గోవిందు, జూనియర్ అసిస్టెంట్ హెచ్. రామాం జనమ్మ రికార్డ్ అసిస్టెంట్ జీవ న, విజయ, గ్రంథాలయ అది . కారులు ప్రతాప ండ్డి, శ్రీని వాసులు, రామాంజ నేయులు, ఖాజా మొద్దీన్, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీర్లపై దుర్భాషలు

- ఇద్దరిపై కేసు నమోదు



ఫిర్యాదు చేస్తున్న కమిషనర్, డిఇ

హిందూపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని ఆబాద్ పేటలో మంగళవారం సాయంత్రం విధి నిర్వహణలో అక్కడికి వెళ్లిన మున్సిపల్ ఇంజనీర్లను దుర్భాషలాడిన ఇద్దరిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఐదో వార్డులోని ఆవాజ్ పేటలో పాత డ్రైనేజీలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త వాటిని వేసే ప్రక్రియ జరుగుతుంది. నిబంధనల మేరకు మున్సిపల్ కొళాయిలను డ్రైనేజీ కు ఎగువ భాగంలో వేయాల్సి ఉండగా డ్రైనేజీ కింది వైపు వేయాలని అదే ప్రాంతానికి చెందిన యూసుఫ్ అనే వ్యక్తి మున్సిపల్ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటికి తనకు మద్దతుగా ఉదయ్ సింహారెడ్డి అనే వ్యక్తిని పిలిపించుకొన్నాడు. వీరిద్దరూ కలిసి మున్సిపల్ మహిళా డిఈ, ఏఈ లను కించపరుస్తూ మాట్లాడడము తో వారు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. సమాచారం తెలుసుకున్న కమిషనర్ మల్లికార్జున వెంటనే అక్కడికి చేరుకొని మాట్లాడారు. మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో మద్దతుగా వచ్చారు. ఉద్యోగులతో కలిసి కమిషనర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. జూనియర్ అడ్వకేట్లుగాఉన్న యూసుఫ్, ఉదయ సింహారెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించడం, దుర్భాషలడడం పై కేసు నమోదు చేసినట్లు సిఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు.

గ్రామాలన్నింటిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ..

గార్లదిన్నె, ఏప్రిల్ 14,ప్రభాత వార్త :మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్లదిన్నెలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, కేక్ కట్ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దళిత సామాజిక వర్గంలో జన్మించి భారత రాజ్యాంగాన్ని రూపొందించి బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతిపాదించిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గార్లదిన్నె మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ ర్యాలీలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులతో కలిసి పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలను నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం వంటి అంశాలపై చర్చలు జరిపి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అశ్విన్ మణిదీప్ కాకుమాను ఐపీఎస్, మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఎం. గోపాల్, గార్లదిన్నె పంచాయతీ కార్యదర్శి ఖాదర్ వలి, మాజీ సర్పంచ్ గేట్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ గుర్రం ఆదినారాయణ, కల్లూరు బాషా, కల్లూరు సుందరయ్య, పాత కల్లూరు ప్రమోద్ కుమార్, తలారి నాగరాజు, కొండమీద రాయుడు, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డి. రవిరాజ్, ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కదిరిప్ప, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హెచ్. రామాంజనేయులు, వికలాంగుల జిల్లా అధ్యక్షులు కొప్పులకొండ పుల్లన్న, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, బూదెడు రామాంజి, కనుంపల్లి గోపాల్, అదెన్న, నరసింహులు, రామాంజి, పెన్నా ఓబిలేసు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించడం అభినందనీయం

ర్యాలీలో సంఘీభావం తెలియజేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

అనంతపురం ఏప్రిల్14 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పండగలా ఏపి మున్సిపల్ ఎంప్లాయిస్ సెల్ అధ్యక్షుడు అజయ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని ఏపి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమీపంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ కార్మికుల ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేసి అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించడం అభినందనీయమని, ఇంజనీరింగ్ కార్మికులు సంఘీభావం ప్రకటించామన్నారు.

ప్రజా ప్రతినిధులు లేని గ్రామసభ ప్రజలు లేక ప్రభుత్వ ఉద్యోగుల చేత సమస్యలను స్వీకరించి తీర్మానం చేసిన పంచాయతీ అధికారులు

నార్పల, ఏప్రిల్14 ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలో మంగళవారం జరిగిన మొదటి పంచాయతీ గ్రామసభకు ప్రజలు లేకుండానే అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభకు ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు హాజరు కావలసి ఉండగా సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు చివరికి పంచాయతీ కార్మికులు సైతం గ్రామసభలో పెట్టి అధికారులు గ్రామసభ నిర్వహించారు. వారి ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారానే సమస్యలు స్వీకరించి తీర్మానం చేశారు. పంచాయితీ లో జరిగే గ్రామసభలు తరచూ ఏ కారణం చేతనో ప్రజలు హాజరు కావడం లేదని అధికారులు అంటున్నారు. విషయంపై నార్పల మేజర్ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో మమతాదేవి మాట్లాడుతూ తాను ముందు నుంచి పరిశీలిస్తున్నాను ప్రజలే ఎవరు గ్రామ సభలకు హాజరు కావడం లేదని ఆమె పాత్రికే యులకు వివరించారు. దీంతో ప్రజ లు హాజరు కాకుండా గ్రామసభ నిర్వహించాల్సి వచ్చింది అన్నారు. ఈ విషయంపై ఇంచార్జీ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు వివరణ కోరగా తాను పంచాయతీ వాహనం ద్వారా 4 రోజుల ముందే గ్రామంలో ప్రచారం జయించానని పంచాయతీలో గల ఎంపిటిసి లకు విషయం తెలిపి సంతకాలు కూడా తీసుకున్నామని అయితే గ్రామ సభకు ఎవరు హాజరు కాలేదని సెక్రెటరీ శ్రీనివాసులు తెలిపారు. గ్రామ సభకు ప్రజలు హాజరైతేనే సమస్యలపై చర్చ జరిగేందుకు, సమస్యలు తీర్మానం చేసేందుకు, అన్ని అంశాలు చర్చించుటకు అనుకూలంగా ఉంటుందని ఏ కారణం చేతలో గ్రామసభకు ప్రజలు హాజరు కాలేదని ఉద్యోగులు చెప్పిన సమస్యలను తీర్మానాలుగా తీసుకుంటామని ఆయన తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా మా క్షిదారులు అయిన 1) ఎన్ .మహమ్మద్ జిలాన్, తండ్రి లేట్ ఖాజా హుస్సేన్ 2) ఎన్.అన్వర్ హుస్సేన్ తండ్రి లేట్ ఖాజా హుస్సేన్, రామచంద్ర నగర్,అనంతపురం గార్లకు హక్కు అనుభవం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ (గిఫ్ట్ డీడ్) డాక్యుమెంట్స్ 1)Doc.7393/1979 తేది 06-12-1979 టి.మహబూబ్ పాషా, తండ్రి టి.మహమ్మద్ అబ్దుల్లా, అనంతపురం మరియు 2) Doc.6788/1982 తేదీ:18-08-1982 ఎన్.ప్యారి బేగం, భర్త ఖాజా హుస్సేన్, అనంతపురం మరియు 3)Doc. 6789/1982 తేదీ:18-08-1982 ఎన్.ఖాజా హుస్సేన్ సాహెబ్ తండ్రి దాదా సాహెబ్, అనంతపురం గార్ల పేరుతో ఉన్న ఒరిజినల్ పత్రములు అనంతపురం రామచంద్రనగర్‌లోని జిరాక్స్ షాపుకు వెళ్తుండగా పోగొట్టుకొన్నారు. ఈ విషయము అనంతపురం 3వ టౌన్ పోలీసు స్టేషను నందు ఫిర్యాదు చేసి వారినుంచి ఒక సర్టిఫికెట్ పొందివున్నారని కావున తమ వద్ద ఒరిజినల్ పత్రములు నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోపల నాకు తెలుపు కోరుచున్నాను.

షెడ్యూలు

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అనంతపురం R.D. మరియు అనంతపురం S.R.D. పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు: వార్డు12, బ్లాక్ 26, T.S.నెం:2141/3, డోర్.నెం: పాత:12-810, 12-811; కొత్త :12-3-160, Asst .No:1001037397. చెక్కుబంది: తూర్పు: రోడ్డు, దక్షిణం: టి.మహమ్మద్ సలీం గారికి చెందిన ఇంటి డోర్ నెం: 12-809 గల ఇల్లు పడమర: రెడ్డివారికి చెందిన ప్లాటు ఉత్తరం: రోడ్డు. కొలతలు:తూర్పు వైపు: 22 అడుగులు లేదా 6.70 మీటర్లు, దక్షిణం వైపు: 50 అడుగులు లేదా 15.24 మీటర్లు,పడమర వైపు: 22 అడుగులు లేదా 6.70 మీటర్లు, ఉత్తరం వైపు: 64 అడుగులు లేదా 19.51 మీటర్లు,మొత్తం విస్తీర్ణం: 139.33 చదరపు గజాలు.

N.R.K.Mohan, Advocate, Ananthapuramu Cell:9440787100

CHANGE OF SURNAME

I, Mandhala Janardhana Naidu (old name) S/o. Venkata Ramappa, Resident of D.No. 1-111, Bondalawada (V), Narpala (M), Anantapuramu Dist. A.P. I have changed my Surname from Madhala Janardhana Naidu (old name) to **MANDALA JANARDHANA NAIDU** (new name). Henceforth my name being as called **MANDALA JANARDHANA NAIDU** for all purposes

CHANGE OF SURNAME

I, Mandhala Lakshmi Devi (old name) W/o. Mandala Janardhana Naidu, Resident of D.No. 1-111, Bondalawada (V), Narpala (M), Anantapuramu Dist. A.P. I have changed my Surname from Mandhala Lakshmi Devi (old name) to **MANDALA LAKSHMI DEVI** (new name). Henceforth my name being as called **MANDALA LAKSHMI DEVI** for all purposes

CHANGE OF SURNAME & NAME

I, TOTLE PALLI SHAIK RAJIVULLA (Old Name) residing at D.No.3/3338-10A, Nallagutta Street, KADIRI, Sri Satya Sai District, AP. That I have changed my Surname and Name TOTLE PALLI SHAIK RAJIVULLA (old name) to **THOTLAPALLI SHAIK RAZIULLA** (New Name) Hence forth my name will be called as **THOTLAPALLI SHAIK RAZIULLA** for all purposes S/o **TOTLEPALLI SHAIK ALI SAB.**

CHANGE OF SURNAME

I TOTLEPALLI SHAIK FAIROZA (Old Name) residing at D.No.3/3338-10A, Nallagutta Street, KADIRI, Sri Satya Sai District, A.P. That I have changed my Surname TOTLEPALLI SHAIK FAIROZA (Old Name) to **THOTLAPALLI SHAIK FAIROZA** (New Name) Hence forth my Name will be called as **THOTLAPALLI SHAIK FAIROZA** for all purposes. W/o **THOTLAPALLI SHAIK RAZIULLA.**

04ATP14_04ATP14.qxd 14-04-2026 PM 11:04 Page 1

డా. బి.ఆర్. అంబేడ్కర్ గారి స్పూర్తితో జిల్లాలో అన్ని పథకాలు అమలు

- డా.బి.ఆర్. అంబేడ్కర్ జీవితం అనుసరణీయం, స్పూర్తిదాయకం, ఆదర్శనీయం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నవ భారత నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా నేటి మంగళవారం ఉదయం అనంతపురము నగరంలోని జిల్లా పరిషత్ డీపీఆర్సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజమ్మ, జిల్లా, డివిజన్ ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ సెల్ సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య, దూదేకుల సంఘం సభ్యులు ఇమామ్ హుస్సేన్, విశ్వ కర్మ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కుర్లపల్లి రంగాచారి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పలు కుల సంఘాల, కార్మిక, మహిళా సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలనతో డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అందరికీ డా.బి.ఆర్ అంబేడ్కర్ గారి 135వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

అంబేడ్కర్ భవనం, బిసి స్టడీ సర్కిల్, ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్, హాస్టల్స్ గురించి నోట్ చేసుకున్నాను అని తెలుపుతూ ముఖ్యంగా అంబేడ్కర్ భవనానికి సంబంధించి సంఘం నాయకులు కోరినట్లుగా, మన ఎస్డీఎఫ్ నిధుల నుండి కొంత మొత్తాన్ని కేటాయించి, ప్రాథమిక మరమ్మత్తులు ఖచ్చితంగా చేయిస్తానని తెలిపారు. స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ.. కొందరు తెలిపిన సమస్యల మేరకు ముఖ్యంగా అంబేడ్కర్ భవన్ గురించి గత సంవత్సరం కూడా చర్చించామని, కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రారంభించుకోలేక పోయామని, కచ్చితంగా వచ్చే సంవత్సరం రిబ్బన్ కట్ చేసి గొప్పగా ప్రారంభించుకుందామని అన్నారు. అలాగే కచ్చితంగా ఆరు నెలల లోపలనే నవోదయ కాలనీలో కానీ లేకపోతే విద్యుత్ నగర్ సర్కిల్లో కానీ ఏర్పాటు చేస్తామని, ఒక 1520 రోజుల లోపలే స్థల పరిశీలన చేసి ఆరు నెలల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే దాదాపు ఈ సంవత్సరం ఎస్సీ సంక్షేమం బడ్జెట్‌లో ఎస్సీలకు ..20,684 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించడం జరిగిందనీ, అలాగే ఎస్టీలకు 9,139 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందనీ తద్వారా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ గారు ఎస్సీ, ఎస్టీల పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంది కాబట్టి దాదాపు ..30,000 కోట్ల రూపాయలు 202627 సంవత్సరానికి బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలో ఉద్యోగాలు ఖాళీ ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులపై కలెక్టర్ గారితో మాట్లాడడం జరిగిందని ఏవైతే ఉద్యోగ ఖాళీలు ఉన్నాయో వాటిని భర్తీ అంశం, అలాగే రాష్ట్రంలో దాదాపు 10,000 కు పైగా ఈ సంవత్సరం గవర్నమెంట్ ఉద్యోగాల భర్తీకి రూపకల్పన చేశారు అని గుర్తు చేశారు. యువనేత, మంత్రి నారా లోకేష్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఉన్నారనీ, దాదాపు ఈ రెండు ఏళ్ల కాలంలోనే అనేకమైన మార్పులు తీసుకొచ్చారనీ, నాణ్యమైన విద్యకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గతంలో స్టూడెంట్స్ సంఖ్య లేక గతంలో మూసివేయబడిన నంబర్ 3 హాస్టల్‌ని ఓపెన్ చేయించమని కోరికపై నిన్ననే కలెక్టర్ గారిని కోరడం జరిగిందనీ, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి నంబర్ 3 హాస్టల్‌ని ఓపెన్ చేయించమని కలెక్టర్ గారిని కోరారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజనమ్మ, పలువురు కార్పొరేషన్ల డైరెక్టర్లు, కుల సంఘాల, ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి ఆశయాలను, స్పూర్తిని, వారి సేవలను కొనియాడారు. పీఎం అజయ్ కేంద్ర ప్రభుత్వ పథకం, ట్రైకార్ కింద ఇరువురు లబ్ధిదారులకు చెక్కులు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బ య్య, ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ, వ్యవసాయ శాఖ జెడి రవికుమార్, డిపిఆర్ఓ బాలకొండయ్య, డ్వామా పిడి సలీం భాష, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు శ్రీనివాసులు, రాము నాయక్, పలువురు ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లు, తదితర వివిధ శాఖ అధికారులు ప్రజా సంఘాల నాయకులు, మహిళ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు, నాయకులు తదితరులు

సమానత్వ సాధనకు నిలువెత్తు నిదర్శనం

ః అంటరానితనం నుంచి అభిమానించే స్థాయికి..! ః వాడవాడలా భారతరత్న అంబేద్కర్‌కు ఘన నివాళి

తాడిపత్రిలో భారతరత్నకు జేజేలు పలుకుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాడికిలో రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

రాయలచెరువు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యువత ఘన నివాళి

పిన్నేపల్లిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసులు

యాడికి(తాడిపత్రి), ఏప్రెల్ 14, ప్రభాతవార్తః

బాల్యం నుంచే అనేక బాధలకు, అవమానాలకు, అంటరానితనానికి గురై ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత ప్రజలందరూ అభిమానించే స్థాయికి ఎదిగిన భారతరత్న బీఆర్ అంబేద్కర్ సమానత్వ సాధనకు నిలువెత్తు నిదర్శనమని యాడికి సీఐ శ్రీనివాసులు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పిన్నేపల్లి ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞానవంతుడు జ్ఞానవం తులకే అర్థమవుతాడు అనేలా ఆయన భారత రాజ్యాంగాన్ని నిర్మించి నప్పుడు మేధావులను సైతం అబ్బుర పరిచాడని, అలాంటివారు యుగానికొక్కరు పుడతారని సీఐ వివరించారు. అనంతరం కాలనీకి చెందిన శ్రీకాంత్, మురళి, చిన్నరాముడు తదితరులు కేకును కత్తిరించి కాలనీలోని అంబేద్కర్ అభిమానులకు పంపిణీ చేశారు. తాడి పత్రిలోని ఎమ్మార్పీఎస్ నాయకులు రాజా రత్నం, పుల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అంబే ద్కర్ అభిమానులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. యాడికిలోని అంబేద్కర్ కాలనీ నుంచి ఆయన చిత్ర పటాన్ని ఊరేగిం పుగా బస్టాండులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తీసుకొని వచ్చి సంబరాలు చేసుకున్నారు.

అక్కడి అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు జగదీష్, నరసింహులు, బాలు, సూరి, గాంధీ, కండక్టరు కంబగిరిస్వామి, నిట్టూరు శివ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాయలచెరువులోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ నివాళులు అర్పించిన వారిలో ఎస్సీ ఆర్మీ కిశోర్, ఈశ్వరయ్య, సతీష్, రాజు తదితరులున్నారు.

సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ కుటుంబానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేయూత

రూ. లక్ష ఆర్థిక సాయం - భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 14 ప్రభాతవా ర్త:

వివిధ పత్రికలలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి, ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ కుటుంబానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

జర్నలిస్టులు సమాజ హితం కోసం నిస్వార్థంగా సేవలందిస్తారని, అలాంటి కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో రమణ మరణ వార్త తెలిసిన వెంటనే స్పందించి ప్రకటించిన మేరకు, ఆయన కుటుంబ సభ్యులకు తన క్యాంప్ కార్యాలయంలో రూ. లక్ష నగదు అందజేశారు. ఈ సందర్భంగా రమణ భార్య కాలువ రాజేశ్వరి, కుమార్తె కాలువ జాహ్నవిలను పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తనవంతు సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే అందించిన సహాయానికి రమణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త బ్యూరో భోగేశ్వర్ రెడ్డి, టీవీ5 సీనియర్ కరెస్పాండెంట్ గుడిపుటి చంద్రశేఖర్, ఏబీఎన్ బ్యూరో సురేష్, ప్రెస్ క్లబ్ ఆడహక్ కమిటీ అధ్యక్షుడు పయ్యవుల ప్రవీణ్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ కుటు ంబానికి ఎమ్మెల్యే అమి లినేని సురేం ద్ర బాబు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అంబేద్కర్ ఆశయాలే స్పూర్తిగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న డిఆర్ఓ విజయసారథి

నివాళులర్పిస్తున్న జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఫైరోజ్ బేగం

శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

విద్యార్థులు డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్పూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం పుట్టపర్తి లోని జానకి రామయ్య ఫంక్షన్ హాల్ నందు భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని ఎస్సీ ఆవాస ప్రాంతాలలో స్మశాన వాటికల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వెంగళమ్మ చెరువు గ్రామానికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్‌ను ఎంపిడిఓకు అందజేశారు.

202425 విద్యా సంవత్సరంలో 10వ తరగ తి, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ కనబరిచిన సాంఘిక సంక్షేమ వసతి గృహ, గురుకుల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి ,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి కే. మోహనరామ్, డిఆర్ డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల డైరెక్టర్లు, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు కలెక్టరేట్లో...అలాగే కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) విజయసారథి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సక్సేనా, వివిధ విభాగాల అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో...శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యా లయ ప్రాంగణంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక న్యాయం, విద్య, సమానత్వం కోసం ఆయన ఆనాడే రాజ్యాంగం ద్వారా పటిష్టమైన భద్రత కల్పించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

జనగణన2027లో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30 వరకు స్వీయగణన కార్యక్రమం

- జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త బ్యూరో

భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జనగణన–2027 ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా స్వీయ గణన కార్యక్రమం నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేందుకు వీలుగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేస్తూ పదిహేను రోజుల ప్రచార షెడ్యూల్ వివరాలు తెలిపారు. షెడ్యూల్ మేరకు ఏప్రిల్ 16న మంత్రులు, ఎమ్మెల్యేలు, పంచాయతీ రాజ్ ప్రతినిధుల గణనతో ప్రారంభమవుతుందని అన్నారు.

17వ తేదీన సచివాలయ సిబ్బంది, జిల్లా కలెక్టరేట్, ఇతర శాఖాధిపతుల కార్యాలయ సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. 18న పద్మ అవార్డు గ్రహీతలు, క్రీడాకారులు, కళాకారుల వంటి ప్రముఖ వ్యక్తులు స్వీయగణన 19న డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 20న ఉపాధి హామీ పథకం కూలీ లకు మొదటి విడతగా అవగాహన కల్పిస్తారు. 21వ తేదీన జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు 22న కళాశాల, విశ్వవిద్యాలయ విద్యా ర్థులు పాల్గొంటారు. ఏప్రిల్ 23న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు నమోదు. 24న గిరిజన ప్రాంతాలు, వారపు సంతల వద్ద 25న పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వృద్ధాశ్ర మాలలో స్వీయ గణన. 26వ తేదీన ప్రజల్లో అవగాహన కోసం జిల్లా కేంద్రంలో సెన్సస్ 5కె రన్ నిర్వహణ ఉంటుంది. 27న పరిశ్రమలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థల సిబ్బంది 28న డ్వాక్రా సంఘాలకు రెండవ విడతగా 29న పోలీస్ సిబ్బందికి, ముగింపు రోజైన 30వ తేదీన ఉపాధి హామీ కూలీలకు రెండవ విడతగా ఈ స్వీయ గణన ఉంటుందని సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ 15 రోజుల కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు కనీసం 10 నుండి 20 మంది వ్యక్తులు స్వీయ గణన చేసుకునేలా సిబ్బంది ప్రోత్సహించాలనీ పేర్కొన్నారు. పత్రికలు, సోషల్ మీడియా, ఇతర మాధ్య మాల ద్వారా ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలనీ సూచించారు. శాఖాధిపతులు తమ పరిధిలోని సిబ్బంది అందరూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం స్వీయ గణన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమైనదని ఎవరినీ దీని కోసం నిర్బంధించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే, దేశాభివృద్ధిలో కీలకమైన ఈ జాతీయ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వాములు కావాలని, డిజిటల్ పద్ధతిలో తమ వివరాలను నమోదు చేసుకుని జనగణనను విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్, అనంతపురం జిల్లా వారు ఆ ప్రకటనలో తెలిపారు.

జిల్లా ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఆదా చేసుకోండి

పీఎం సూర్య ఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 100 రాయితీ - గాజులపల్లిలో తాగునీటి సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

దళితుల ఇంట సూర్య ఘర్ పథకాన్ని స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఖర్చును తగ్గించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచించారు. మంగళవారం కళ్యాణదుర్గం మండలం గాజులపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆయన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఈ పథకం ద్వారా సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే ప్రతి నెల సుమారు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లభిస్తుందని తెలిపారు. బీసీ వర్గాలకు సబ్సిడీతో పాటు ప్రభుత్వం నుంచి 98 శాతం వరకు రాయితీ లభిస్తోందని, మిగిలిన మొత్తాన్ని కూడా ప్రభుత్వం భరిస్తూ వారికి 100 శాతం రాయితీ అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 2,438 మందికి సుమారు రూ.27.50 కోట్ల వ్యయంతో సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం కాలంలో మౌలిక సదుపా యాలు పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. గాజులపల్లి గ్రామంలో తాగునీటి కొరత నివారణకు రెండు రోజుల్లో మోటారు ఏర్పాటు చేసి, సమీపంలో ట్యాంకు నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో చింతపండు కొడుతున్న మహిళలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఈఈ చంద్రమోహన్, సోమశేఖర్, ఏఈ రఘునాథ్ బాబు, సీనియర్ నేత మోరేపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు నారాయణపురం గాజులపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘననివాళులర్పించిన ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ,ఎడిసిసి బ్యాంకు చైర్మన్ మంటిమడుగు కేశవరెడ్డి,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి,మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ జాతి,వర్గం తేడా లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరికి సమానా అవకాశాలు ఉండాలని కృషిచే సిన మహనీయుడు అంబేడ్కర్,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుడు,రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ జయంతిని జరుపుకోవడం చాలలిఆ సంతోషంగా ఉందన్నారు.అనంతరం శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా పి.ఎం.ఎ.జె. ఎ.వై కింద డ్వాక్రా సంఘాల సభ్యలకు రూ,34 లక్షల చెక్‌లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన అన్నాక్యాంటీన్ ప్రారం బించా రు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత,మండల కన్వీనర్ లక్ష్మినా రాయణ,శింగనమల మార్కెట్ యాడ్ వైస్‌చైర్మన్ శైలజ,సింగిల్‌విండో అధ్యక్షు డు కేశన్న,టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ,టిడిపి నాయకులు శ్రీధర్‌బాబు,పసుపుల శ్రీరామిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ,కూటమి నాయకులు దళిత సంఘాల నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొనియాడారు. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులను పంచారని పేర్కొన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం గర్వకారణ మన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని దళిత సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారా యణస్వామి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమ బిందు, నాయకులు తలారి మస్తానప్ప, మున్సిపల్ కౌన్సిల్ మెంబర్ బిఎస్ కృష్ణారెడ్డి, నాయకులు ఫజ్లు, గుజరి మహమ్మద్ ఖాజా, ఆటో ఖాజా, కూటమి నాయకులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ - టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు

అనంతపురం ఏప్రిల్14 ప్రభాతవార్త

దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు కొనియాడారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో అంబే ద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ పాలన కొనసాగు తోందని, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తోందని, దేశానికే కాకుండా ప్రపంచంలో మరిన్ని దేశాలు అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్పూర్తిగా తీసుకుం టున్నారని, ఇది మనదేశానికి ఎంతో గర్వకార ణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, ఏపిఐ ఐసి డైరెక్టర్ చల్లా లక్ష్మీప్ర సాద్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, కార్యనిర్వ హణ కార్యదర్శి కొండవీటి భావన, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అర్షదుల్లా, మాజీ మేయర్ స్వరూప, టిడిపి నా యకులు కొండవీటి సుధా కర్‌నాయుడు, కృష్ణకుమార్, భూలక్ష్మి, మీడి యా కోఆర్డినేటర్ దబ్బర కుమార స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పి స్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పూలనాగరాజు

గొప్ప దార్శనీకులు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి) అన్న నినాదంతో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించారని నేడు అదే బాటలో నారా చంద్రబా బునా యుడు సమాజంలో అస మానతలు తొలగిపోవడా నికి కృషి చేస్తున్నాం ్నారు. బి.ఆర్.అంబేద్కర్‌కు భారతరత్న రావడంతో ఎన్టీఆర్ కృషి ఎంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసిన మంత్రి అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవాన ంద, పెన్న హోబిళం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ఎంపీడీవో బి.వి. రవిప్రసాద్, తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, ఎంఈవో హెచ్. ఈశ్వరప్ప, జేపీసీ నాయకులు ఎం.భాస్కర్‌బాబు, సి.ఎర్రిస్వామి, మీనుగ వెంకటేశులు, పెద్దముష్టూరు గుండ్రాయప్ప, సింగాడి దుర్గ ప్రసాద్, ఎం.రాజు, కౌకుంట్ల రవి, రాంపురం చెన్నప్ప, కౌకుంట్ల సురేష్, ఎం.వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ, వివిధ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ బి.మహానంది సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

: కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

: రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఆదర్శప్రాయుడు అంబేద్కర్..అడుగుజాడల్లో నడుద్దాం-కమిషనర్ జస్వంతరావు

అనంతపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

సామాజిక ప్రయోజనాల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఆదర్శప్రాయుడు అడుగు జాడల్లో పయనిద్దామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కమిషనర్ ఛాంబర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ టిపిఓ ఓంకార్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగరాజు, మెప్మా అధికారి కాటమయ్యతో పాటు సిబ్బంది, వర్క్ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివా ళులు అర్పిస్తున్న కమిషనర్ జస్వంతరావు, సిబ్బంది